## రైలు కింద పడి రిటైర్డ్ ఉద్యోగి మృతి

**టి మీడియా ,డిసెంబర్ 13, టేకులపల్లి**

మండలంలోని తడికలపూడి రైల్వే స్టేషన్‌లో ప్రమాదవశాత్తు రైలు కింద పడి మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం... పాల్వంచ పట్టణానికి చెందిన ఏపీ స్టీల్ ప్లాంట్లో పనిచేస్తున్న మాజీ ఎంప్లాయ్ దల్ సింగ్ (65) కొత్తగూడెంలో కాకతీయ ఎక్స్ప్రెస్ రైలుబండిలో వరంగల్ జిల్లా నెక్కొండ గ్రామంలో తమ మనవరాలుతో తమ కూతురు ఇంటికి వెళ్తుండగా తడకలపూడి రైల్వే స్టేషన్‌లో ఎదురుగా వస్తున్న గూడ్స్ బండి కోసం రైలును నిలిపివేశారు. నిలిపి ఉన్న సమయంలో కిందికి దిగి కదులుతున్న రైలు బండిని ఎక్కుతూ ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. సమాచార నిమిత్తం బంధువులకు తెలిపినట్లు తెలిపారు.


ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 17
సంచిక : 96
పేజీలు : 3

ఆదివారం, డిసెంబర్ 14, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


# నేడు మలి విడత సమరం



**-భద్రాద్రి 138 పంచాయతీలు,1,123 వార్డులు**

**-ఖమ్మం లో 160 సర్పంచ్,1,379వార్డులు**

**టి మీడియా ,డిసెంబర్ 13,ఉమ్మడి ఖమ్మం బ్యూరో:**పంచాయతీ ఎన్నికల మలిదశ పోరుకు సమయం ఆసన్నమైంది. భద్రాద్రి జిల్లాలోని అన్ని పార్టీలూ రెండో విడత ఎన్నికల సమరంలోకి దూకాయి. ఇప్పటికే హోరాహోరీ ప్రచారాన్ని సాగించారు. ఈ నెల 14న ఎన్నికలు జరుగనుండడంతో శుక్రవారంతో ప్రచారం పరిసమాప్తమైంది. ఈ రెండో విడతలో జిల్లాలోని ఏడు మండలాల పరిధిలో ఉన్న 156 పంచాయతీలకు ఎన్నికలు జరుగాల్సి ఉంది. కోర్టు అభ్యంతరాలతో రెండు పంచాయతీలకు అధికారులు ఎన్నికలు నిర్వహించడం లేదు. ఇక 154 పంచాయతీల్లో ఇప్పటికే 16 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 138 పంచాయతీలకు ఈ నెల 14న ఎన్నికలు జరుగనున్నాయి. ఈ సమరంల్లో 408 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇక 1,384 వార్డులకుగాను 248 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 1,123 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ వార్డుల్లో 2,598 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. విజయం కోసం అన్ని పార్టీలు శక్తియుక్తులు ప్రయోగిస్తున్న వేళ.. రాష్ట్రంలో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్, సీపీఐ పార్టీల నాయకులు ఈ విడతలో పాల్వంచ, చుంచుపల్లి మండలాల్లో ఎవరికి వారుగా పోటీలో నిలిచారు

**16 పంచాయతీలు ఏకగ్రీవం..**

భద్రాద్రి జిల్లాలో రెండో విడతలో 16 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. దీంతో 138 జీపీలకే ఎన్నికలు జరుగనున్నాయి. ఇప్పటికే పంచాయతీలకు మెటీరియల్ సిద్ధమైంది. అశ్వారావుపేట మండలంలో ఒక పంచాయతీ కాంగ్రెస్, మరో పంచాయతీ స్వతంత్ర అభ్యర్థికి, దమ్మపేటలో మూడు కాంగ్రెస్‌కు, ఒకటి బీఆర్ఎస్‌కు ఏకగ్రీవమయ్యాయి. అలాగే.. ములకలపల్లిలో ఒకటి, చంద్రుగొండలో రెండు, అన్నపురెడ్డిపల్లిలో రెండు చొప్పున కాంగ్రెస్‌కు ఏకగ్రీవమయ్యాయి. పాల్వంచలో నాలుగు, చుంచుపల్లిలో ఒకటి సీపీఐకి ఏకగ్రీవమయ్యాయి.

**కాంగ్రెస్, సీపీఐ ఎవరికి వారే..**

రాష్ట్రమంతా పొత్తు ఉన్నప్పటికీ కొత్తగూడెంలో పొత్తు లేదంటూ సీపీఐ, కాంగ్రెస్ నాయకులు ఎవరికి వారుగా పోటీలో నిలిచారు. ప్రత్యర్థులుగా మారి నువ్వా నేనా అన్నట్లుగా తలపడుతున్నారు. ముఖ్యంగా పాల్వంచ, చుంచుపల్లి మండలాల్లో ఆ రెండు పార్టీల నాయకులు పొత్తు ధర్మాన్ని పక్కన పెట్టి సర్పంచ్ స్థానాల్లోనూ, వార్డు స్థానాల్లోనూ పోటీపడుతున్నారు. సీపీఐ బలపర్చిన అభ్యర్థుల తరపున కొత్తగూడెం ఎమ్మెల్యే, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రచారం చేస్తున్నారు. కొన్నిచోట్ల ఈ రెండు పార్టీలు బద్ధశత్రువులుగా మారి పరస్పర ఆరోపణలు కూడా చేసుకుంటున్నాయి.



**ఖమ్మం లో 160 పంచాయతీలు..**

ఖమ్మం జిల్లాలోని ఆరు మండలాల్లో ఈ నెల 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరుగనున్నాయి. కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, ముదిగొండ మండలాల్లోని పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. ఈ విడతలో ఆరు మండలాల్లోని 183 సర్పంచ్ స్థానాలకు, 1,686 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. అయితే, ఇందులో 23 సర్పంచ్ స్థానాలు, 306 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఒక వార్డుకు నామినేషన్ దాఖలు కాలేదు. ఈ ఏకగ్రీవ పంచాయతీలు, వార్డులు మినహాయించి 160 సర్పంచ్ స్థానాలకు, 1,379 వార్డు స్థానాలకు ఈ నెల 14న అధికారులు ఎన్నికలు నిర్వహించనున్నారు. సర్పంచ్ స్థానాలకు 451 మంది, వార్డు స్థానాలకు 3,352 మంది అభ్యర్థులు ఈ ఎన్నికల బరిలో దిగి తమ అద ృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

**'పంపిణీ' షురూ**

భద్రాద్రి, ఖమ్మం జిల్లాల్లో రెండో విడత ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రంతో ముగియడంతో

మిగతా 3లో

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్



**టి మీడియా,డిసెంబర్13,భద్రద్రి కొత్తగూడెం:** రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం క్లబ్ నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శని వారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంత ృప్తి వ్యక్తం చేశారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన తాగునీటి వసతి, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు తదితర అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అలాగే పీ.ఓలు, ఓ.పీ.ఓలతో కూడిన పోలింగ్ బ ృందాలన్నీ హాజరయ్యారా లేదా అన్న విషయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందిందా లేదా అన్నది ప్రతి అధికారి జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి పోలింగ్ సామాగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ ద ృష్టికి తీసుకురావాలని సంబంధిత ఆర్.ఓలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో సమర్థవంతంగా, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే సంబంధిత పై అధికారులను సంప్రదించి పరిష్కారం పొందాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, శాంతియుతంగా సాగేందుకు ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ తెలిపారు.ఈ పరిశీలనలో సంబంధిత శాఖల అధికారులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సత్రంలో అపవిత్రం

### దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కు ఫిర్యాదు

**టి మీడియా ,డిసెంబర్ 13,మఠంపల్లి:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలోని ఆర్యవైశ్య సత్రంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని లక్ష్మీ నరసింహ స్వామి వారి భక్తుడు మాజీ సత్ర చైర్మన్ కేవి నరసింహారావు ఆందోళన చెందుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ కమిషనర్, మట్టపల్లి ఈవో కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆ ఫిర్యాదు పత్రాన్ని పాత్రికేయులకు అందజేశారు.వారు మాట్లాడుతూ మా తండ్రి వెంకటేశ్వర్లు మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముత్యాలంపాడు గ్రామం నివాసి మట్టపల్లి మహాక్షేత్రము నందు ఆర్యవైశ్య అన్నదాన సత్రమును మా నాన్న 1950 సంవత్సరంలో

మిగతా 3లో



# అంజన్ బాబుకు సన్మానం

**టి మీడియా,డిసెంబర్ 13,మధిర:**
ఖమ్మంపాడు గ్రామ నూతన సర్పంచ్‌గా ఇటీవల ఎన్నికైన అంజన్ బాబు గారిని వారి మిత్రుడు, సీనియర్ మాథ్స్ లెక్చరర్ కోట వెంకటేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా కోట వెంకటేష్ గారు మాట్లాడుతూ, అంజన్ బాబు గ్రామ అభివ ృద్ధికి క ృషి చేసి ప్రజల విశ్వాసానికి నిలువుటద్దమవ్వాలని ఆకాంక్షించారు. అలాగే రాజకీయ రంగంలోనూ, శ్రీనిధి విద్యాసంస్థల అభివ ృద్ధి దిశగా అంజన్ బాబు గారు అగ్రగామిగా రాణించాలని కోరుకున్నారు. గ్రామ అభ్యున్నతి, విద్యా వికాసం ద్వారా యువతకు ఆదర్శంగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



# జ్ఞాపకాలు...మధురం

## జేడీఏవీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**టీ మీడియా, డిసెంబర్ 13, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మండలం మాధారం టౌన్ షిఫ్‌లోని జేడీఏవీ(జవహర్ దయాళ్అంగ్లో వేదిక్)స్కూల్‌లో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆపూర్వంగా సాగింది. 2001- 02 బ్యాచీ పదోతరగతి విద్యార్థులు పాతికేళ్ల అనంతరం కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ మధురానుభూతిని పొందారు. వివిధ స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులు ఒకేవేదికపై చేరుకోని తమ బంధాలు, తరగతిగతిలో చేసిన అల్లరి, చిలిపి పనులను పంచుకుంటూ సందడిచేశారు. తమ ఆనాటి గురువులను పుష్పగుచ్చాలు, మేళతాళాలతో సభాస్థలానికి తీసుకవచ్చి గురువుల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. గురువులను ఘనంగా సన్మానించి మెమోంటోలను అందజేశారు. పాఠశాలలో ప్రస్తుతం 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు చెన్నంగులగడ్డ ఆశ్రమ పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు బోయిన ముత్తయ్య ప్యాడ్లు,పెన్నులు,పరీక్ష సామాగ్రిని వితరన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.నరసింహారావు, పూర్వ విద్యార్థులు పి.రమ్య, మధులత,పద్మజ,సునీల్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 80 కిలోమీటర్లు నడుచుకుంటూ సాహసం చేసిన ఇద్దరు విద్యార్థులు

**టీ మీడియా, డిసెంబర్ 13, జూలూరుపాడు**
ఖమ్మం ఎస్సి బాలుర వసతి గృహం నుండి పారిపోయి వస్తున్న ఇద్దరు విద్యార్థులను పోలీసులు సోమవారం పెట్రోలింగ్ చేస్తుండంగా గుర్తించారు. వీరిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి వివరాలు సేకరించగా వారు కొత్తగూడెం, బూడిదగడ్డ, బ్రహ్మం కాలనీకు చెందిన మాదరపు రాజేష్, నవీన్‌లుగా వారు చెప్పారని ఎసై పురుషోత్తం తెలిపారు. సుమారు వీరు 80 కి.మి నడిచినట్టు తెలిపారు. వారి తల్లితండ్రులకు విషయాన్ని తెలియపరచి, ఆకలితో వున్న వారికీ స్నాక్స్ పెట్టించి, కొత్తగూడెం 3 టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎసై పురుషోత్తం తెలిపారు.



# ప్రజలు ఓటు హక్కును వినియోగించాలి

**టి మీడియా,డిసెంబర్ 13, కామేపల్లి**
రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ప్రజలు స్వేఛ్ఛే, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నేడు రెండోవ విడత గ్రామ పంచాయతీల ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్‌లో వినియోగించే ఎన్నికల సామగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేస్తూ, నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి చెక్ లిస్టు ఆధారంగా అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని, ఉప సర్పంచ్ ఎన్నిక తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.
పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు యం.వి. మధుసూదన్, శ్రీలత, ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ బి. శ్రీనివాసులు, తహసీల్దార్లు సుధాకర్, రవి కుమార్, ఎంపీడీవోలు రవీందర్, జశ్వంత్ కుమార్, సంబంధి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మలి విడత సమరం

ఆ పార్టీల నాయకులు తాము బలపర్చిన అభ్యర్థుల తరపున 'పంపిణీ' షురూ చేశారు. నగదుతోపాటు మద్యం బాటిళ్లు వంటివి ఓటర్ల ఇళ్లకు వెళ్లి అందిస్తూ వారిని ప్రలోభాలకు గురిచేస్తున్నారు. ఓటరు స్లిప్పు ఉంటేనే అభ్యర్థులు నగదు ఇస్తారన్న ప్రచారంతో కొన్ని గ్రామాల్లోని ప్రజలు కూడా ఓటరు స్లిప్పులతో ఎదురుచూస్తున్నారు. ఆయా గ్రామాల్లో కొందరు అభ్యర్థులు ఓటుకు రూ.500 చొప్పున పంపిణీ చేస్తుండగా.. ప్రత్యర్థులు రూ.1,000 చొప్పున పంపిణీ చేస్తూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. మద్యాన్ని కూడా ఏరులై పారిస్తున్నారు. తొలి విడతలో కూడా ఓటర్లు అభ్యర్థులందరి దగ్గరా నగదు తీసుకుంటున్నారు. ఓటు మాత్రం తమకు నచ్చిన అభ్యర్థికే ఓటు వేస్తున్నారు. అభ్యర్థులు తమ క్యాడర్‌తో రేయింబవళ్లూ ప్రచారం చేయిస్తూ వారికి మందు విందులను ఏర్పాటు చేస్తున్నారు.

**ప్రముఖుల ప్రచారం..**
రెండో విడత ఎన్నికలు జరుగుతున్న గ్రామాల్లో ప్రముఖ నాయకులు విస్త ృత ప్రచారం చేశారు. ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి, హరిప్రియ, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు తదితరులు గ్రామగ్రామానికీ వెళ్లి బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థుల విజయం కోసం ప్రచారం చేశారు.

**జిల్లాలో2,51,327 మంది ఓటర్లు**
జిల్లాలో రెండో విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు ఖమ్మం కలెక్టర్ అనుదీప్ ఓ ప్రకటనలో తెలిపారు. కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లోని 183 గ్రామ పంచాయతీలు, 1,686 వార్డుల స్థానాలకు రెండో విడత ఎన్నికలో ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో ఒక్క వార్డుకు నామినేషన్ దాఖలు కాలేదని, 23 పంచాయతీలు, 306 వార్డులు ఏకగ్రీవమయ్యాయని వివరించారు. మిగిలిన 160 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు. వీటిల్లో మొత్తం 451 మంది సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో ఉన్నట్లు వెల్లడించారు. ఇక 1,379 వార్డుల స్థానాల్లో 3,352 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు 2,023 బ్యాలెట్ బాక్సులు, 1,831 మంది పోలింగ్ అధికారులు, 2,346 మంది ఓపీవోలను సిద్ధం చేశామన్నారు. 28 లొకేషన్లలో 304 క్రిటికల్ కేంద్రాలు ఉన్నాయని, అక్కడ సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ రెండో విడత పంచాయతీ ఎన్నికలలో మొత్తం 2,51,327 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేఛగా, న్యాయబద్ధంగా వినియోగించుకోవాలని కోరారు.

## ఆర్యవైశ్య సత్రంలో అపవిత్రం

స్థాపించి ముక్కోటి ఏకాదశి,శ్రీ స్వామి వారి పెద్ద కళ్యాణమమునకు సత్రము నడిపించినారు.అప్పట్లో ఆర్యవైశ్య సత్రము యందు పందిర్లు వేసుకొని కృషా?నది నుండి నీరు మోసుకొని వచ్చి అన్నదానము చేసినారు.ఆ తర్వాత దాతల విరాళములతో కొన్ని గదులు భోజనములు చేసేందుకు హాలు కట్టించినారు. అప్పట్లో నరసింహ స్వామి వారి దర్శనమునకు వచ్చు భక్తులకు పరిసర తండాల లంబాడీ తండా వాళ్ళకు మా అన్నదాన సత్రములో భోజనమునకు వచ్చేవారు. మానాన్న బీద వారు పాపం అని వారికి భోజనము పెట్టేవారు. సత్రము యందు నేను 1994లో అధ్యక్షులుగా ఉండి నా యొక్క సేవలు అందించడం జరిగింది. మేము మానాన్న ఉన్నప్పుడు నుండి ఈనాటి వరకు శ్రీ మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి వారికి ప్రతి ముక్కోటికి లక్ష ఆరెపత్రి పూజ వార్షికముగా చేయించుచున్నాము. 1990 నుండి ఈ సత్రములో నిత్యాన్నదానము చేయుచున్నారు. ప్రస్తుతము సత్రములోకి వెళ్ళాలంటే ఆర్యవైశ్య యాత్రికులకు చాలా భయంగా ఉన్నది.కారణం ఏమనగా సత్రములో అసాంఘీక కార్యక్రమాలు,వంట మనిషితో పాటు,సత్రములో మేనేజ్మెంటు వారు మద్యం త్రాగడం వలన సత్రములోని శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి మందిరములో అర్చకత్వము చేసే వారు కూడా మద్యం సేవించి అమ్మవారికి నివేదన చేయుచున్నా పట్టించుకునే వారు లేరు. లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధికి భక్తులు కోటి ఆశలతో వచ్చి ముక్కులు తీర్చుకుంటున్నారని మహిమ గలిగిన దేవుని సన్నిధిలో ఇలా అపవిత్రం చేయడం తగదని, అధికారులు స్వయంగా విచారించి ఈ క్షేత్రము నందు ఇలాంటి ఈ సత్రాన్ని దేవాదాయ శాఖ వారు స్వాధీనము చేసుకుని మరో మారు ఇలాంటి సంఘటనలకు తావు లేకుండా వారిపై చర్యలు తీసుకోవాలని కొత్త వెంకట నరసింహారావు అధికారులను కోరారు.



# పులుసు బొంత, వట్టివాగుపై తట్టెడు మట్టి తవ్వలే

- **రేగా పై పాయం ఫైర్**

**టీ మీడియా, డిసెంబర్ 13, మణుగూరు**
పులుసు బొంత, వట్టి వాగు ప్రాజెక్టుల కోసం ఎమ్మెల్యే రేగా కాంతారావు తట్టెడుమట్టి కూడా ఎత్తలేదని మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఎద్దేవా చేశారు. శాసనసభ్యుడుగా మంజూరు చేయించిన పనులను కూడా పూర్తి చేయించలేకపోయారన్నారు. సోమవారం కిన్నెర కళ్యాణమంటపంలో విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో కనీసం డ్రైనేజీలు కూడా పూర్తి చేయలేదన్నారు. అంబేద్కర్ సెంటర్ నుండి బొంబే కాలనీ వరకు సమితిసింగారంలో డ్రైనేజీని అసంపూర్తిగా నిర్మించారన్నారు. గుండాల నుండి రంగాపురం వరకు రూ.60 కోట్లతో డబల్ రోడ్డు తమ కాలంలో నిధులు మంజూరు అయ్యాయని, రేగా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. తెలంగాణ ద్రోహి రేగా అని మండిపడ్డారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం అడ్డుకున్నాడని అన్నారు. అనంతరం పినపాక నియోజ కవర్గం కన్వీనర్ చందా సంతోష్ కో-ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు రేగాను విమర్శించారు. ఈ కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ కేవీ రావు, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఉపాధ్యక్షులు జాన్, బీరం సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు పీర్నాక్ నవీన్, సర్వేశ్వరరావు, తరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

